క్లుప్తంగా

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన డీఎస్పీ

గొలుగొండ: కృష్ణాదేవిపేట జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని డీఎస్పీ మోహన్ సందర్శించారు. ఇక్కడ పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఇక్కడ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశామని ఎస్సై వివరణ ఇచ్చారు.

11న జుత్తాడలో గణిత మేళా



కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎంఈవో

చోడవరం రూరల్: జుత్తాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11న గణిత మేళా నిర్వహించనున్నారు. ఇందులో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఒక విభాగం, 6 నుంచి 9వ తరగతి వరకు మరొక విభాగంగా ఒక్కొక్క పాఠశాల నుంచి ఒక్కొక్క గ్రూపు విద్యార్థులు పాల్గొనవచ్చు. గుమ్ములూరి కృష్ణవేణి- త్యాగరాజు చెల్లూరి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మేథ్స్ ఫెయిర్‌లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ. వెయ్యి, రూ.750, రూ.500తోపాటు ధ్రువపత్రాలను ప్రదానం చేస్తారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు సిహెచ్.రాజేశ్వరి తెలిపారు.ఈ మేరకు గణిత మేళా కరపత్రాన్ని సోమవారం ఎంఈవో జయలక్ష్మి విడుదల చేశారు.

దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ



విద్యార్థులకు మెటీరియల్ అందిస్తున్న సతీష్

రావికమతం: స్థానిక భవిత కేంద్రంలోని 20 మంది పదో తరగతి విద్యార్థులకు చోడవరానికి చెందిన ఉప్పల సతీష్ పరీక్ష మెటీరియల్‌ను సోమవారం వితరణగా అందించారు. భవిత కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్, గోడ గడియారం అందించారు. మేడివాడ హైస్కూల్ హెచ్‌ఎం రామారావు, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మినాయుడు, జగన్నాథనాయుడు దాత సతీష్, ఆయన కుమారుడు హర్షలను అభినందించారు.

రైతుల పంట నమోదు పూర్తి



రావికమతం ఆర్బీకేలో వివరాలు సరిచూస్తోన్న రైతులు

రావికమతం: రబీ సీజన్ 2023–24లో రైతులు ఆయా పొలాల్లో వేసిన పంటల విస్తీర్ణం, సాగు వివరాలు ఈకేవైసీ, బయోమెట్రిక్, ఓటీపీ ద్వారా పూర్తి చేసి ఆ వివరాలను ప్రతి ఆర్బీకేల లోని నోటీసు బోర్డులో ఉంచామని ఏవో రూప సోమవారం తెలిపారు. రెండు రోజుల్లోగా ప్రతి రైతు వివరాలను సరి చూసుకోవాలని, తప్పొప్పులు ఏమైనా ఉంటే అక్కడి ఆర్బీకే ఇన్‌చార్జికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు. ఆ తర్వాత మార్పులు చేర్పులకు అవకాశం ఉండదన్నారు. కార్యక్రమంలో ఆమెతో పాటు రావికమతం ఆర్బీకే ఇన్‌చార్జి త్రిమూర్తులు కూడా ఉన్నారు.

రూ.10 వేల పింఛన్ అందజేత



యశ్వంత్‌కుమార్‌కు పింఛన్ నగదు అందజేస్తున్న ఎంపీపీ రాజారామ్

మాడుగుల: గాదిరాయిలో సికిల్‌సెల్ ఎనిమియాతో బాధపడుతున్న సిరిపోళ్ల యశ్వంత్‌కుమార్ అనే బాలుడికి రూ.10 వేలు పింఛన్‌ను ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ సోమవారం అందజేశారు. ప్రతి నెలా బాలుడు వైద్య ఖర్చుల నిమిత్తం ఈ మొత్తం అందజేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి వెత్సా రమేశ్ తెలిపారు. సర్పంచ్ పెంటకోట జగన్నాథరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పర్రె రామునాయుడు, కాతా వెంకటరమణ, బాలుడు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ముకుందపురంలో రైతు భరోసా కేంద్రం



ముకుందపురంలో సచివాలయ భవనం




కె.జె.పురం శివారు తెలకలదీపంలో ఆర్బీకే



కె.జె.పురంలో నూతనంగా నిర్మించిన సచివాలయం -1

కె.జె.పురంలో అభివృద్ధికి సోపానం

- రూ.5.20 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన నేడు
- హాజరు కానున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



ఎస్సీ కాలనీలో మంచినీటి ట్యాంకు



సీసీరోడ్లు, డ్రైనేజీలు



అప్పలరాజుపురం నుంచి కె.జె.పురం పోవు రహదారి

మాడుగుల రూరల్: కె.జె.పురం గ్రామ సచివాలయాలు–1,2 పరిధిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరై మంగళవారం ప్రారంభించనున్నారు. రూ 5.20 కోట్లతో వీటిని పూర్తి చేశారు. గ్రామ సచివాలయం–1కు రూ.40 లక్షలతో చేపట్టారు. తెలకలదీపంలో రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రంతోపాటు, జలజీవన్ మిషన్ పథకంలో రూ.3.25 కోట్లతో ఇంటింటి కుళాయిలు, మంచినీటి ట్యాంకు నిర్మించారు. వీటితోపాటు గడప గడపకు మన ప్రభుత్వంలో రూ.40 లక్షలతో 10 సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. ఉపాధి హామీ పథకం నిధులతో పాలగెడ్డ నుంచి కె.ఎల్.బి. పట్నం పోవు రహదారి పనులు, కళ్లాలకు పోవు మరో నాలుగు గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులు రూ.14 లక్షలతో చేపట్టారు. ఎస్సీ కాలనీలో నూతనంగా రూ.3 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును, కె.జె.పురం నుంచి అప్పలరాజుపురం పోవు రెండు కిలోమీటర్ల మేర బీటీరోడ్డును ప్రారంభిస్తారు. దీన్ని ఏపీఏఐఎండీపీ నుంచి రూ.55.30 లక్షలతో నిర్మించారు. వీటితోపాటు ఎస్సీ కాలనీలో రూ.20 లక్షలతో మినీ కల్యాణ మండపం నిర్మాణానికి, కె.జె.పురం కరణం గారి మదుం నుంచి వంటర్లపాలెం పోవు సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు.

నేడు సాయంత్రం ముకుందపురంలో..

ముకుందపురంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం సాయంత్రం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రారంభిస్తారు. గ్రామ సచివాలయ భవనాన్ని రూ.40 లక్షలతో ఆర్బీకే భవనం రూ.23 లక్షలతో నిర్మించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేశామని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట



గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశాం. సీసీరోడ్లు, డ్రైనేజీల తోపాటు గ్రామ సచివాలయ వ్యవస్థలో ప్రధాన భూమిక వహిస్తున్న సచివాలయం, రైతు భరోసా కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణాలతో వసతి సమస్య తీరింది. తాగునీటి సమస్యకు పూర్తి పరిష్కారం లభించింది. డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

– జామి రమణబాబు, గ్రామ సర్పంచ్ కె.జె.పురం, మాడుగుల మండలం

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి

రోలుగుంట: అడ్డసరంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. 304 మంది రోగులకు వైద్యులు ధనలక్ష్మి, అనిషా పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులను కలసి శిబిరానికి అధికంగా వస్తున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్య వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని వారికి అవసరమైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఈవో మృతికి సంతాపం



ఈవో సుదర్శనరావుకు సంతాపం తెలుపుతున్న అధికారులు

మాకవరపాలెం: స్థానిక మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి(ఈవో) సుదర్శనరావుకు సిబ్బంది సంతాపం తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఈయన ఇక్కడ రెండేళ్లుగా ఈవోగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గత నెల 19న బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మరణించాడు. సోమవారం స్థానిక సచివాలయం వద్ద సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మి, పంచాయతీల కార్యదర్శులు, వలంటీర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా బాలరాజులబాబు పండగ

రోలుగుంట/నర్సీపట్నం: బాలరాజులబాబు పండగను రోలుగుంటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లిలో ఈ పండగ జరిగింది. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

నర్సీపట్నం ఆర్డీవో జయరాం



ఎలక్షన్ అధికారులతో సమావేశమైన ఆర్డీవో జయరాం

నర్సీపట్నం: ఎన్నికల నియమావళిని అనుసరించి ఎవరి విధులను వారు సక్రమంగా నిర్వర్తించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హెచ్.వి.జయరాం అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమాళిపై అధికారులతో సోమవారం ఆయన తన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వారంలో ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందన్నారు. ఎలక్షన్ ఆఫీసర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల కోడ్‌ను అధికారులు ఎటువంటి పక్షపాతం లేకుండా అమలు చేయాలన్నారు. నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎంసీసీ అమల్లోకి వస్తుందని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు అమలు చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో ఎ.జాన్ లింకన్, డివిజనల్ సర్వేయర్ రమణ, ఎలక్షన్ సెల్ డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజు పాల్గొన్నారు.

సిటీ క్లబ్ అక్రమ నిర్మాణాలను వదలిపెట్టం

ఆర్డీవో జయరాం

నర్సీపట్నం: సిటీ క్లబ్ అక్రమ నిర్మాణాలను వదలిపెట్టే ప్రసక్తిలేదని ఆర్డీవో హెచ్.వి.జయరాం పేర్కొన్నారు. సిటీ క్లబ్ ఉన్న ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ ఇప్పటికే అక్రమ నిర్మాణాలపై అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. మున్సిపల్ అధికారులకు ఇప్పటికే సిటీక్లబ్ నిర్వాహకులకు రెండు పర్యాయాలు నోటీసులు జారీ చేశారని సూచించారు. నిబంధనల మేరకు మూడో నోటీసు జారీ, మున్సిపల్ యాక్టు ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. నాతవరం మండలం, వల్సంపేట గ్రామ పరిధిలోని సర్వే 180లో ప్రభుత్వ భూమిని అక్రమణదారుల నుంచి కాపాడి, హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు ఎ.రాజు, చిరంజీవి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ వారం స్పందనలో 20 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూసమస్యలకు సంబంధించివి ఉన్నాయి.

బుచ్చెయ్యపేటలో తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తా

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ
- రూ.1.20 కోట్లతో ఇంటింటి కుళాయి పనులు ప్రారంభం



మంచినీటి ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: మండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. బుచ్చెయ్యపేటలో రూ.1.20కోట్లతో చేపట్టే జలజీవన్ మిషన్ ఇంటింటి కుళాయి, మంచినీటి ట్యాంక్‌ల నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన ప్రారంభించారు. మండల కేంద్రంలో తీవ్ర తాగునీటి ఎద్దడి దృష్ట్యా రెండు మంచినీటి ట్యాంకులకు రూ.80 లక్షలు, ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు రూ.40 లక్షలు మంజూరు చేశామన్నారు. వేసవిలో భూగర్భ జలాలు ఇంకిపోయి తీవ్ర తాగునీటి ఎద్దడి వచ్చి ట్యాంకులతో మంచినీరు సరఫరా చేసే రోజులు పోవాలన్నారు. మహిళలు తాగునీటి ఇబ్బందులు పడకుండా గ్రామానికి రూ.1.20 కోట్లు మంజూరు చేశామన్నారు. వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుచ్చెయ్యపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, కోఆపరేటివ్ అధ్యక్షుడు సుంకరి శ్రీను, మాజీ సర్పంచ్ గాంధీ, వైస్ సర్పంచ్ ధనంరెడ్డి దేవి, వార్డు మెంబర్లు శనివాడ అప్పారావు, సూరిశెట్టి సత్తిబాబు, గనిరెడ్డి సత్తిబాబు, జేతు హరీష్ పాల్గొన్నారు.

3 ప్రధాన రోడ్ల మరమ్మతులకు రూ.65 లక్షల మంజూరు

చీడికాడ: మండలంలోని మూడు ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్ల మరమ్మతులు (ప్యాచ్ వర్క్)లకు రూ.65 లక్షలు మంజూరైనట్లు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సోమవారం తెలిపారు. ఈ నిధులతో చీడికాడ మండలం పెదగోగాడ రోడ్డు నుంచి చీడిపల్లి, వాకపల్లి మీదుగా తెనుగుబూడి (దేవరాపల్లి మండలం)కి, విజయరామరాజుపేట(చోడవరం మండలం) బి.ఎన్.రోడ్డు నుంచి కోనాం వరకు, తురువోలు నుంచి చీడికాడ వరకు ఆర్అండ్‌బీ రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభమవుతాయన్నారు.

అన్ని దానాల కంటే అన్నదానం మిన్న

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



వడ్డన చేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. స్థానిక ఉమామహేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆయన భక్తులకు వడ్డన చేసి అన్నసమారాధన ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి అమ్మవారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. ఏటా మాదిరిగా అమ్మవారి కల్యాణ తీర్థ మహోత్సవాలు పూర్తయిన తర్వాత ఈ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, జేసీఎస్ మండల కన్వీనర్ కేవీ రమణ, గండిపడాల అప్పలరాజు, గుండు రాంబాబు, దీవి శంకర్, సోమిరెడ్డి పేరునాయుడు, గుల్లిపల్లి మురళీ, కొల్లి ఈశ్వరరావు, పరవాడ రవి, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యం

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: పాడి పరిశ్రమ, మేకల పెంపకదారుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వెంకన్నపాలెంలో ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరం, పాడి రైతుల అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ధర్మశ్రీ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పాడి రైతుల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమల, మేకలు, గొర్రెలు పెంపకందారుల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బీమాతోపాటు పాడి రైతులకు సబ్సిడీ రుణాలు ఇస్తుందన్నారు. పాలకు మద్దతు ధర పెంచామన్నారు. చేయూత పథకం కూడా మహిళా పాడి రైతులకు ఉపయోగపడిందని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల్లోనే పశుసంవర్ధక శాఖ నుంచి వైద్యులతో వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చా మన్నారు. అనంతరం 40 పాడిగేదెలు, 60 గొర్రెలు, మేకలకు సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, గ్రామ సర్పంచ్ మొల్లి ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ విభాగం జిల్లా అధ్యక్షుడు మొల్లి సోమునాయుడు, నంబారు శ్రీనువాసరావు, మండల రైతు సలహా మండలి చైర్మన్ నాగిరెడ్డి నారాయణమూర్తి, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ



మాట్లాడుతున్న అనురాధ

కె.కోటపాడు: సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందినట్లు వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ అన్నారు. సోమవారం కె.కోటపాడులో సచివాలయ, బూత్ కన్వీనర్, సర్పంచ్, ఎంపీటీసీలతో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ప్రజలకు చేసిన మేలును వారికి ఇంటికి వెళ్లి సచివాలయ, బూత్ కన్వీనర్లు వివరించాలన్నారు. మరలా సీఎంగా జగన్‌ను గెలిపించేందుకు వారి మద్దతు కోరాలన్నారు. గత ప్రభుత్వ కాలంలో జన్మభూమి కమిటీ వల్ల ప్రజలు పడిన ఇబ్బందులను వివరించాలని ఎంపీపీ సూచించారు. వసలవెళ్లిన ఓటర్లను కలవాలన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ చల్లా సత్యనారాయణమూర్తి, వైస్ ఎంపీపీలు రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాగ విజయలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ ఏటుకూరి రాజేష్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, పైల అమ్మాజీ, బండారు ముత్యాలనాయుడు, రామస్వామిపాత్రుడు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



శిక్షణ తరగతుల్లో మాట్లాతున్న శాస్త్రవేత్త నాగేంద్ర

నాతవరం: ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు పండించడం వల్ల రోగాలు రాకుండా కాపాడుకోవచ్చునని రాంబిల్లి మండలం హరిపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టరు నాగేంద్ర తెలిపారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రేమ కిసాన్ హార్టికల్చర్, వ్యవసాయ రైతు ఉత్పాదకత సంఘం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించొచ్చన్నారు. స్థానికంగా లభ్యమయే ఆవు మూత్రం, పేడతో తయారీ చేసే ఘనామృతం, ద్రవామృతంతో పంటలు సాగు చేయాలన్నారు. ఎంపీడీవో జాగారపు రాంబాబు మాట్లాడుతూ ప్రకృతి సాగు చేసే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త ప్రసాద్ ఎఫ్‌పీవో సీఈవో చంద్రకళ, ఎఫ్‌పీవో మండల సంఘం అధ్యక్షుడు గాడి రామచంద్రమూర్తి, డైరెక్టరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికల యుద్ధానికి సంసిద్ధం కావాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

విప్ ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్

బుచ్చియ్యపేట: ఎప్పుడు ఎన్నికలు జరిగినా సంసిద్ధం కావడమే మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఉద్ఘాటించారు. సోమవారం బుచ్చియ్యపేటలో ఆయన కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటి నుంచే కార్యకర్తలు ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉన్నారన్న సంకేతాన్ని చూసి ప్రతిపక్షాలకు వెన్నులో వణుకు పుట్టించాలన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు బొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ఎవరైనా ఎదురు నిలవడానికి జంకాలని, ఆ రీతిలో కార్యకర్తలు సంసిద్ధం కావాలన్నారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, మండల ఇన్‌చార్జి గేదెల శేషు, నాయకులు కోవెల జనార్దనరావు, జోగా కొండబాబు, దొండా నారాయణమూర్తి, సుంకర శ్రీను, చిత్రాడ జగదీష్, పెదిరెడ్ల మాణిక్యం, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు. సచివాలయ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



అడ్డసరంలో మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు వెంకట రామన్

నర్సీపట్నం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపునకు సమష్టిగా పని చేద్దామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా బూత్ కన్వీనర్లతో నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ చంద్రబాబు పాలన, వైఎస్సార్‌సీపీ జగనన్న పాలన మధ్య ఎంత తేడా ఉందో ప్రతి ఇంటికీ వెళ్లి వివరించి ప్రజల నుంచి మద్దతు కూడకట్టాలన్నారు. సర్వేలన్నీ గెలుపును స్పష్టం చేస్తున్నాయి. అలాని ధీమా పడకుండా నియోజకవర్గంలో పార్టీ జయకేతనం ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ 30 వేల మెజార్టీతో విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. బూత్ కన్వీనర్లకు పార్టీ కిట్లను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, సాగిన లక్ష్మణమూర్తి, పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, రుత్తల శ్రీనువాసరావు, లగుడు నాగేశ్వరరావు, లెక్కల సత్యనారాయణ, నాయకులు చింతకాయల వరుణ్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ధర్మశ్రీని మెజార్టీతో గెలిపిస్తాం

రోలుగుంట: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీని మెజార్టీతో గెలిపిస్తామని వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు గొర్లె వెంకట రామన్, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు తెలిపారు. మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని అడ్డసరంలో విస్సారపు కృష్ణ, కొండపాలెంలో మాజీ సర్పంచ్ బంటు సూర్యనారాయణ దేముళ్ల అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముందు రోలుగుంట పాత రామమందిరం వద్ద మండల కమిటీ సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ పోతల లక్ష్మీ మాట్లాడుతూ విప్ కరణం ధర్మశ్రీని రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు సమష్టిగా పని చేయాలని కోరారు. పార్టీ నాయకులు టి.వి.రమణ, మద్దు అప్పలనాయుడు, తమటపు సత్యంనాయుడు, శెట్టి వెంకటరాజారావు, ఉలబాల రాము, చెట్టుపల్లి వెంకట్రావు, వద్దాది సతీష్, రైల్వే అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీరామ్మూర్తి, చోడవరం నాయకుడు జయదేవ్ పాల్గొన్నారు.